క్లుప్తంగా

కార్మికుల భద్రతకు ప్రాధాన్యం

తెనాలిఅర్బన్: కార్మికుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు సూచించారు. మున్సిపల్ భవన కూల్చివేత పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. కూల్చివేత ద్వారా వెలువడే డస్ట్‌ను శుభ్రంగా తొలగించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారు.

పేదలకు అన్నదానం

తెనాలిఅర్బన్: శ్రీ కాళీమాత దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శివాజీచౌక్‌లోని దేవస్థానం వద్ద శుక్రవారం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ గుమ్మడి రమేష్ మాట్లాడుతూ దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి రెండో శుక్రవారం పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు దసరా మహోత్సవాలను దేవస్థానం వద్ద నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని చెప్పారు. కార్యక్రమం కమిటీ సభ్యులు యర్రు శ్రీనివాసరావు, కందేపి సీతారామయ్య, నక్కా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

12న తెనాలిలో అప్రంటీస్ మేళా

తెనాలిఅర్బన్: తెనాలి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 12వ తేదీన నేషనల్ అప్రంటీస్ మేళాను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రావి చిన వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు చినరావూరులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మేళా ప్రారంభమవుతుందని చెప్పారు. 15 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు దీనిలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఐటీఐ పాసైన విద్యార్థులందరూ తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో హాజరు కావాలని సూచించారు. సంప్రదించాలన్నారు.

రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు

తాడికొండ: రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన నిడమర్రు గ్రామానికి చెందిన రైతులకు శుక్రవారం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో ఈ-లాటరీ విధానం ద్వారా 25 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. రైతుల సమక్షంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు ముందుగా ట్రైల్ రన్ వేసి.. అనంతరం ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టారు.

దసరా ఉత్సవాలకు ఆలయం ముస్తాబు

గ్రామంలోని ఆలయ ముఖద్వారం

దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు

- తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు
- అమ్మవారి నామస్మరణతో మార్మోగనున్న నందివెలుగు
- ఇతర ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తుల రాక

తెనాలిటౌన్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు రూరల్ మండలం నందివెలుగు గ్రామంలోని అగస్తేశ్వరస్వామి -కనకదుర్గాదేవి ఆలయం వైభవంగా ముస్తాబయింది. ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీవరకు నిర్వహించే దసరా ఉత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. బెజవాడ దుర్గమ్మ దర్శనానికి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ ఆలయాన్ని దర్శించుకుంటారని పెద్దల మాట. త్రేతా యోగం నాటి అగస్తేశ్వస్వామి సన్నిధిలో పూర్వ అమ్మవారి ప్రచండమైన కంచుకాళికా రూపంలో వెలిశారు. దసరా ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు అమ్మవారిని ప్రతి రోజు వివిధ అలంకారాల్లో అలంకరించి భక్తులకు దర్శనమిస్తారు. తొలి రోజు శ్రీ బాల త్రిపురసుందరీ దేవి, రెండోవ రోజు శ్రీ గాయత్రీదేవి, మూడోవ రోజు శ్రీ అన్నపూర్ణదేవి, నాల్గోవ శ్రీలలితా త్రిపుర సుందరీదేవి, 5వ రోజు శ్రీ సరస్వతీ దేవి, 6వ రోజు శ్రీ ధనలక్ష్మి దేవి, 7వ రోజు శ్రీ కనకదుర్గమ్మ తల్లి, 8వ రోజు శ్రీ మహిషాసురమర్ధిని, 9వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించనున్నారు. ప్రతి రోజు భక్తులకు అన్నదానం నిర్వహించనున్నారు. గ్రామస్తులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శ్రీ దుర్గాదేవి 90వ శరన్నవరాత్రి ఉత్సవాలను దిగ్విజయం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, అర్చక స్వాములు సూచించారు. అమ్మవారి విగ్రహం వద్ద హోమాది కార్యక్రమాలతో పాటు దేవస్థాన కల్యాణ మండపంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. చెక్కభజనలు, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, హరికథలు ఉంటాయని వెల్లడించారు.

అనారోగ్యానికి దోమలే ప్రధాన కారణం

ర్యాలీలో పాల్గొన్న బాలచంద్రమౌళి

తెనాలిఅర్బన్: ప్రజారోగ్యానికి దోమలే ప్రథమ శత్రువులన్ని మలేరియా సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి తెలిపారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మలేరియాశాఖ ఆధ్వర్యంలో రామలింగేశ్వరపేటలో శుక్రవారం దోమల నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు నీటి నిల్వల్లో గుడ్లు పెట్టి వాటి సంతతిని అభివృద్ధి చేసుకుంటాయని పేర్కొన్నారు. దోమలు కుట్టడం వలన విషజ్వరాలు, డెంగీ, మలేరియా, బోధకాలు, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.. దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం స్పెషల్ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో దోమల నియంత్రణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లంక ధనవరలక్ష్మి, ఉపాధ్యాయురాలు ఎన్.మేరిజోన్స్, మలేరియా సూపర్‌వైజర్ దీపాల శ్రీనివాసరావు, సయ్యద్ కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం పెంపకానికి అవకాశం

కొల్లిపర: వీబీజీ రాంజీ పథకం ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరంలో బహువార్షిక పశుగ్రాస పెంపకానికి అవకాశం ఉందని ఏపీవో నల్లగోర్ల వెంకయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ లబ్ధి దారుడు ఐదు ఎకరాల భూమితో పాటు జాబ్ కార్డు కలిగి ఉండాలని చెప్పారు. పాడి గేదలు కూడా ఉండి నీటి సదుపాయం కలిగి ఉన్న వాళ్లు స్వర్ణ గ్రామ పంచాయతీ వెటర్నరీ అసిస్టెంట్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
ఎకరాకు రెండు సంవత్సరాలకు గానూ పశు గ్రాసాన్ని సాగు చేసుకున్నందుకు రూ.69,781 చెల్లిస్తారని పేర్కొన్నారు. మండలంలో 20 గ్రామాల్లోని పాడి రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 57/2025 in O.S No.60/2022

Between:
తాళ్ళూరి పూర్ణచంద్రకుమారి W/o. వెంకటేశ్వరరావు, తెనాలి. DHr
and
ఆతుకూరి పూర్ణచంద్రరావు, @ పూర్ణచంద్రరావు, S/o. సీతారామయ్య, తెనాలి. JDr

పై నెంబర్ EPలో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్ స్వాధీనములో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది.27-10-2026వ తేది ఉదయం గం.10.30ని॥ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

Shedule: Guntur Dist., Tenali Sub Dist., Tenali Town, Salipet, jaladivari street, muncipal town 4th ward 2nd block, Rs.no119,120 both numbers constituted as singe plot an extent of 100sq.yds of site RCC daba house bearing door no.16-32-14 RCC ground floor bounded by **East:** Abburi Nagendram wall 27-00ft, **South:** Property of Atukuri Syamala 66-10ft, **West:** Muncipal Bazaar by name jaladivari street 66ft, **North:** wall of Tunuguntla jagadish etc.66-ft. in between the above boundaries undivided half share in a extent 100sq.yds of site RCC daba house bearing door no.16-32-14 RCC ground floor and fist floor.
Market Value: 62,00,000, DHR Value: 35,00,000, Amina Value: 65,00,000/-
Sale Date: 27-10-2026, Further Hearing: 3-11-2026
Note: ECదాఖలా 1వ కాలం ప్రకారం JDR మరియు వగైరాలు కలిసి SBI Tenali వారికి Depost of Title Deed, Dock No: 12635/2025, SRO Patamataలో Regd తనఖా చేసియున్నారు. సదరు పై షెడ్యూలు దాఖలా ఐటం 3వ తనఖాకు లోబడి వేలం పాట జరుగువలయును.

యస్.వి.మహేశ్వరరావు
DHR తరుపు న్యాయవాది, తెనాలి. సెల్ :9676158237

వేలం ప్రకటన

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 58/2025 in O.S No.62/2022

Between:
తాళ్ళూరి వెంకటేశ్వరరావు S/o.సుబ్బారావు, తెనాలి. DHr
and
ఆతుకూరి పూర్ణచంద్రరావు, S/o. సీతారామయ్య, తెనాలి. JDr

పై నెంబర్ EPలో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్ స్వాధీనములో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది.27-10-2026వ తేది ఉదయం గం.10.30ని॥ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

Shedule: Guntur Dist., Tenali Sub Dist., Tenali Town, Salipet, jaladivari street, muncipal town 4th ward 2nd block, Rs.no119,120 both numbers constituted as single plot an extent of 100sq.yds of site RCC daba house bearing door no.16-32-14 RCC ground floor bounded by **East:** Abburi Nagendram wall 27-00ft, **South:** Property of Atukuri Syamala 66-10ft, **West:** Muncipal Bazaar by name jaladivari street 66ft, **North:** wall of Tunuguntla jagadish etc.66-ft. in between the above boundaries undivided half share in a extent 100sq.yds of site RCC daba house bearing door no.16-32-14 RCC ground floor and fist floor.
Market Value: 62,00,000, DHR Value: 35,00,000, Amina Value: 65,00,000/-
Sale Date: 27-10-2026, Further Hearing: 3-11-2026
Note: ECదాఖలా 1వ కాలం ప్రకారం JDR మరియు వగైరాలు కలిసి SBI Tenali వారికి Deposit of Title Deed, Dock No: 12635/2025, SRO Patamataలో Regd తనఖా చేసియున్నారు. సదరు పై షెడ్యూలు దాఖలా ఐటం 3వ తనఖాకు లోబడి వేలం పాట జరుగువలయును.

యస్.వి.మహేశ్వరరావు
DHR తరుపు న్యాయవాది, తెనాలి. సెల్ :9676158237

జిల్లా వైద్యశాలలో రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి

తెనాలిఅర్బన్: జిల్లా ఆస్పత్రిలో వైద్యసేవలను అవసరమైన వారు ఉపయోగించుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ టి.సౌభాగ్యవాణి సూచించారు. ప్రధాని మోదీ అధికారం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా వైద్యశాలలో రక్తదాన శిబిరం, ఐ డోనేషన్ క్యాంపు నిర్వహించారు. నలుగురు తమ కళ్లను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. అలాగే ముగ్గురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్ఎంవో డాక్టర్ మంజూష, వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మధుబాబు, డాక్టర్ సాయిహానీ, డాక్టర్ సంపూర్ణమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

- తెనాలి జిల్లా వైద్యశాలను సెకండరీ హెల్త్ విభాగ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ రంగారావు శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. పలు వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం రూ.కోటి విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నన్నపనేని ప్రతాప్‌తో ఆ నిధులతో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, పలువురు వైద్యులు ఉన్నారు.

విద్యార్థులకు పండ్ల మొక్కలు పంపిణీ

మొక్కల పంపిణీలో చందు రామారావు

తెనాలి: డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కొల్లూరు మండల గ్రామం అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరికీ వారి కోరిన (మామిడి, జామ, ద్రాక్ష ,సీతాఫలం, రామా ఫలం, వాటర్ ఆపిల్, పనస, ఉసిరి, డ్రాగన్ ఫ్రూట్ వంటి 15 రకాల) 160 మొక్కలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ చందు రామారావు, పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు కామినేని శ్రీనివాసరావు, సంస్థ చైర్మన్ బీవీ నారాయణ, వైస్ చైర్మన్ పి.నాగరాజు, కార్యదర్శి కె.బెన్‌హర్‌బాబు, స్థానిక పెద్దలు నాగళ్ల ష్ణారావు, నాగళ్ల రాంబాబు పాల్గొన్నారు. విద్యార్థులకు మొక్కలు, వాటి పెంపకం అవసరంపై అవగాహన కల్పించి అధిక మొత్తంలో మొక్కలను నాటించాలనేది కార్యక్రమ ఉద్దేశంగా అతిథులు తెలిపారు. హెచ్ఎం డీవీ సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రఖ్యాత రచయిత ముదిగొండ శివప్రసాద్‌కు నివాళి

శివప్రసాద్ చిత్రపటం వద్ద నివాళి

తెనాలి: ప్రముఖ రచయిత, చారిత్రక నవలా చక్రవర్తి ఆర్ఎస్ఎస్ జ్యేష్ట కార్యకర్త ముదిగొండ శివప్రసాద్‌కు బీజేపీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణ గంగానమ్మపేటలోని బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి టి.అనంతాచార్యులు మాట్లాడుతూ ముదిగొండ శివప్రసాద్ బహుగ్రంథకర్త, చారిత్రక నవలా చక్రవరిగా గుర్తుచేశారు. మన జాతి మహోజ్వల చరిత్రను మధించి, అనేక పరిశోధనలు చేసి, తనదైన సృజనాత్మక శైలిలో శ్రీలేఖ, శ్రావణి వంటి కాల్పనిక నవలలు అనేకం రచించిన సాహితీవేత్త ముదిగొండ శివప్రసాద్ మృతి తీరనిలోటుగా చెప్పారు. అమరావతి నేపథ్యంలో ఆరు నవలలు రాశారని, ముసునూరు చక్రవర్తులపై 'అమృతోదయం' నవల రాసినట్లు, ఆయన రచనలు 134 పుస్తకాలు ప్రచురితమ య్యాయని వివరించారు. హైదరాబాద్‌లో గురువారం రాత్రి గుండెపోటుతో మరణించిన శివప్రసాద్‌కు అనంతాచారితోపాటు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కటారి వాసుదేవనాయుడు, నార్త్ మండల అధ్యక్షుడు గోళ్ల దేవరాజ్, రూరల్ మండల అధ్యక్షుడు కడియాల నందకిశోర్, ధూపం శంకర్, శ్రీనివాసలింగం పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

మంగళగిరి టౌన్: ప్లాస్టిక్ వ్యర్థాలతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేఎల్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ (సీఈఏ) ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మకూరులో ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి వలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శించి ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. విద్యార్థి విభాగం ఇన్‌చార్జి డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కాలుష్యం సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన పర్యావరణ సమస్యల్లో ఒకటని పేర్కొన్నారు. ప్రోగ్రామ్ ఇన్‌చార్జి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మించవచ్చన్నారు. కార్యక్రమానికి సీఈఏ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు సమన్వయకర్తగా వ్యవహరించారు. సీఈఏ వలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారధి వర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ పవన్‌కుమార్, అడ్వైజర్ డాక్టర్ హబీబుల్లా ఖాన్ అభినందించారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు

తాడేపల్లి రూరల్: స్థానిక కేఎల్ యూనివర్సిటీలో కేఎల్ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళగిరి ఆర్ఎంఎస్ఎంఈ డిప్యూటీ మేనేజర్ గునీత్‌సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్టార్టప్‌లకు నిధుల సమీకరణ, ఎంఎస్ఎంఈ రుణాలు, ప్రభుత్వ రుణ హామీ పథకాల గురించి వివరించారు. కేఎల్‌యూ శాఖ మేనేజర్ అనూరాధ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, రిటైల్ బ్యాంకింగ్ రంగాల్లో అందుబాటులో ఉన్న ఆర్థిక సదుపాయాలను వివరించారు. వర్సిటీ వీసీ డాక్టర్ పార్థసారధి వర్మ మాట్లాడుతూ.. వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాలనుకునే వారికి ఆర్థిక సహకారంపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమానికి డాక్టర్ కేవీవీ రాజు సమన్వయకర్తగా, డాక్టర్ కేఎస్ వెంకటేశ్వరకుమార్ సహ సమన్వయకర్తగా వ్యవహరించారు. విద్యార్థి క్లబ్ అధ్యక్షుడు కౌటిల్య, కార్యదర్శి స్టీఫెన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన నేత కాన్షీరామ్

రేపల్లె: దేశంలో 85 శాతం ఓటర్లుగా ఉన్న బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపించిన నాయకుడు మాన్యవార్ కాన్షీరామ్ అని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రేపల్లె అసెంబ్లీ ఇన్‌చార్జి దోవా రమేష్‌రాంజీ కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్షీరామ్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బహుజనుల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించిన నాయకుడు కాన్షీరామ్ అని పేర్కొన్నారు. అంబేడ్కర్ ప్రతిపాదించిన రాజకీయ అధికారం అన్నింటికీ కీలకం అనే భావనకు అనుగుణంగా బహుజనుల రాజ్యాధికార సాధన కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ రేపల్లె ఇన్‌చార్జి అంద్రాజు రామరాజు మాట్లాడుతూ.. కాన్షీరామ్ ఆశయాల సాధన కోసం దేశంలోని అనేక రాజకీయ పార్టీలు పోరాటాలు కొనసాగిస్తున్నాయన్నారు. బహుజన నాయకురాలు మాయావతి నాలుగు సార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంలో కాన్షీరామ్ కృషి కీలకమన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జూలకంటి బుజ్జిబాబు, జేబీపీ జిల్లా కమిటీ సభ్యుడు నేరుసు వెంకట రమణాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మేకతోటి మోక్షానందం, ఆవుల సాంబశివరావు, గాలి సురేష్, దారం యోహాన్, అంబేడ్కర్, బడుగు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్యతో బాలికల్లో ఆత్మవిశ్వాసం

మంగళగిరి రూరల్: బాలికలు ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని కేఎల్ యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ అన్నారు. పెదవడ్లపూడిలోని నాగార్జున హైస్కూల్ విద్యార్థినులకు శుక్రవారం వర్సిటీ ఎన్ఎస్ఎస్, సీఎస్ఈ-2 విభాగం ఆధ్వర్యంలో ఆత్మరక్షణ నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు తమ భద్రతకు ప్రాధాన్యమిస్తూ లక్ష్య సాధనపై దృష్టి సారించాలని సీఎస్ఈ-2 విభాగాధిపతి డాక్టర్ బి.తిరుపతిరెడ్డి సూచించారు. బాలల హక్కులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు.

యథేచ్ఛగా ఇసుక దందా

- అక్రమంగా తరలిస్తున్న కూటమి నాయకులు
- లారీల రాకపై నిరసనతో ట్రాక్టర్ల వినియోగం
- లైసెన్సు లేని వారు నడుపుతుండడంతో ప్రమాదాలు
- తాజా ఘటనలో ఇద్దరు దుర్మరణం
- పెద్ద దిక్కులను కోల్పోయిన రెండు కుటుంబాలు

మృతదేహాల వద్ద విలపిస్తున్న బంధువులు

ఆందోళనకారులతో మాట్లాడుతున్న ఎస్ఐ ప్రసాద్

తెనాలి రూరల్: కృష్ణా నదీ పరివాహక మండలాలైన గుంటూరు జిల్లా కొల్లిపర, బాపట్ల జిల్లా కొల్లూరులో ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా తరలిస్తూ కూటమి నాయకులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక అక్రమ తరలింపును సహించేది లేదని ఓ వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటనలు చేస్తున్నా, ఈ రెండు మండలాల్లో ఇసుకాసురుల ఆటలకు కళ్లెం వేసేవారే లేకుండాపోయారు.
కొల్లిపర మండలంలోని ఇసుక రీచ్‌లు కొంతకాలంగా మూతపడ్డాయి. దీంతో ఇసుక వ్యాపారులు బాపట్ల జిల్లా కొల్లూరు మండలం నుంచి ఇసుక తెప్పించి విక్రయాలు జరుపుతున్నారు. ట్రాక్టర్ ఇసుకకు కొల్లూరులోని నిర్వాహకులకు రూ.800 నుంచి రూ.1,000 వరకు చెల్లించి, కొల్లిపర మండలంలో ట్రాక్టర్ ఇసుకను రూ.2,000 నుంచి రూ.2,500 వరకు విక్రయిస్తున్నారు. ప్రతిరోజూ మండలంలో సుమారు 50 ట్రాక్టర్ల ఇసుక అన్‌లోడింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి వరకు కొల్లూరు నుంచి ఇసుక లారీలు హనుమాన్‌పాలెం, తూములూరు మీదుగా గుంటూరుకు వెళ్లేవి. అధిక లోడుతో వెళ్తున్న లారీల కారణంగా రోడ్లు దెబ్బతినడంతోపాటు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు లారీల రాకపోకలపై ఆందోళన వ్యక్తం చేయడంతో కొల్లూరు నుంచి నేరుగా గుంటూరుకు వెళ్తున్నాయి.

పెద్ద దిక్కులను కోల్పోయిన కుటుంబాలు..

తూములూరు శివారులో జరిగిన ప్రమాదంలో రెండు కుటుంబాలు పెద్ద దిక్కులను కోల్పోయాయి. యేమినేని రాఘవమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అందరికీ వివాహాలు జరిపించారు. రోజూ కూలి పనులకు వెళ్తేనే జీవనం సాగే కుటుంబం ఆమెది. ఇక అద్దంకి రాజారావుకు భార్య శివపార్వతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమార్తెలకు వివాహాలు జరిపించారు. రెండేళ్ల క్రితం వరకు కల్లు గీయడానికి వెళ్లిన రాజారావు, ప్రస్తుతం కూలి పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇకపై తన జీవనం ఎలా సాగుతుందోనని భార్య విలపిస్తున్న తీరు కంటతడి పెట్టిస్తోంది. ఇసుక మాఫియా ధనదాహానికి ఈ రెండు కుటుంబాలు పెద్ద దిక్కులను కోల్పోయాయి.
మృతుల బంధువులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని, అప్పటివరకు మృతదేహాలను తరలించేందుకు వీల్లేదని పట్టుబట్టారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఎన్.సి. ప్రసాద్ అక్కడికి చేరుకుని మృతుల బంధువులతో మాట్లాడారు. న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా తరలిస్తున్నా అటు మైనింగ్ అధికారులు గానీ, పోలీసులు గానీ పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లాలు మారుతున్నా ఏ ఒక్క అధికారి ఇటువైపు చూడటం లేదు. ఇకనైనా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లైసెన్సు లేని వారితో ఇసుక తరలింపు..

లైసెన్సు లేని యువకులకు ట్రాక్టర్లు ఇచ్చి ఇసుకను అక్రమంగా తరలిస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. తూములూరు శివారులో జరిగిన ప్రమాదంలో యేమినేని రాఘవమ్మ (70), అద్దంకి రాజారావు (56) అక్కడికక్కడే మృతి చెందారు. ట్రాక్టర్ నడిపిన యువకుడికి లైసెన్సు లేదని పోలీసుల విచారణలో వెల్లడైంది. కొల్లిపర మండలంలో కొద్దికాలం క్రితం లైసెన్సు లేని మైనర్ల కారణంగా రోడ్డు ప్రమాదం జరిగింది.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

తెనాలి బ్రాంచి
బలిజేపల్లివారి వీధి, మారీస్‌పేట, తెనాలి - 522202, గుంటూరు జిల్లా,
ఫోన్: 9912223806. ఇ-మెయిల్: tenali@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See proviso to rule 6(2) / 8(6)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/6(2) తో చదువుకునసే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.08-10-2026 తేదీ నాటికి రూ.1,32,55,794/- (అక్షరాల ఒక్క కోటి ముప్పై రెండు లక్షల యాభైఐదు వేల ఏడు వందల తొంభై రూపాయలు మాత్రమే) మరియు ది.08-10-2026 నుండి తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. మరియు సదరు ఆస్తిని ది.28-10-2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని 1) మెస్సర్స్ రవీంద్ర ఇంజనీరింగ్ మరియు సొల్వెంట్స్(ఋణగ్రహీత), యజమాని: సంకా రవీంద్ర ప్రసాద్, డి.నెం.14-5-5, శ్రీ మహాలక్ష్మీ నిలయం, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీ సంకా రవీంద్ర ప్రసాద్ (సంస్థ యొక్క యజమాని), తండ్రి: ఆంజనేయులు, డి.నెం.14-5-5, మారీస్‌పేట, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్, 3) శ్రీమతి సంకా హిమబిందు (హామీదారురాలు), భర్త: శ్రీ సంకా శ్రీనివాస్, డి.నెం.14-5-5, మారీస్‌పేట, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్, 4) శ్రీమతి సంకా బిందు మాధవి (హామీదారురాలు), భర్త: శ్రీ సంకా రవీంద్ర ప్రసాద్, డి.నెం.14-5-5, మారీస్‌పేట, గోవిందరాజుల వారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్ మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ- వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరములు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : ఐటమ్ నెం.1 : (దస్తావేజు నెం.4282/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-3 అ॥, దక్షిణం: షేక్ మీరావలి యొక్క అస్తి 96-00 అ॥, పడమర: రైల్వే యొక్క అస్తి 10-00 అ॥, ఉత్తరం: దేవతి హిమబిందు ఆస్తి యొక్క హద్దు (2వ ఐటమ్) 98-06 అ॥.
ఐటమ్ నెం.2 : (దస్తావేజు నెం.4283/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-9 అ॥, దక్షిణం: 1వ ఐటమ్ 98-06 అ॥, పడమర: రైల్వే యొక్క ఆస్తి 10-00 అ॥, ఉత్తరం: నల్లా రామారావు యొక్క ఆస్తి 101-00 అ॥. సమీప డోరు నెం.14-4-87 నందు ఈ నాలుగు హద్దుల మధ్యగల 137.00 చ॥గ॥లు లేదా 115.00 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము అన్ని అనుభుక్తపు హక్కులతో సహా.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంకుకు తెలిసినంత వరకు ఏమి లేవు
రిజర్వు ధర	రూ.1,20,65,000/-
ధరావత్తు సొమ్ము	రూ.12,06,500/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేదీ: 28-10-2026 ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6695987397A

బిడర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను మరియు ఇయండి స్థితి కోసం support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సంప్రదించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్: 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.
గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటి, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టబద్ధమైన / చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.
స్థలం: తెనాలి, తేది: 09-10-2026
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి, గుంటూరు జిల్లా.

పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. ఈ ఫోన్ నెంబర్లకు తెలుపగలరు. తగు చర్యలు తీసుకొనబడును.
షేక్ అబ్దుల్లా - సర్క్యులేషన్ ఇన్‌చార్జ్ : 9010614996
తెనాలి - దాసు కొప్పల - 7997958274
యం.మల్లిఖార్జునరావు - JO - 9705977784
టోల్ ఫ్రీ నెం. : 1800 2125 9899
సాక్షి తెలుగు దినపత్రిక
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు. వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు, శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచినవారు
తెనాలి డివిజన్
90102 23706 (తెనాలి, వేమూరు, రేపల్లె)
99122 25447 (తెనాలి)